సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
బుధవారం 17 ఏప్రిల్ 2024
పేజీలు : 10

# కాంగ్రెస్‌ను గెలిపించండి

## స్పీకర్ ప్రసాద్‌కుమార్





మర్పల్లి మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) దరలు పెంచి సామా న్యుని నడ్డి విరిచిన భాజాపాకు ఎన్నికలలో బుద్ది చెప్పి కాంగ్రెస్ పార్టీ పార్టీ భలపరి చిన చేవేళ్ళ ఎంపి అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాలనీ అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. మర్పల్లి మండల కేంద్ర లోని ఎంసిఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్యకార్య కర్తలసమావేశంలో ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో

# చేవెళ్లలో అభివృద్ధిని చూడండి

# అభ్యర్థినీ...చూడండి

- చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
- రాజకీయంగా ఎదుర్కోలేక రంజిత్‌రెడ్డిపై అభాండాలు వేస్తారా ?
- చేవెళ్ల మహిళా కాంగ్రెస్ శక్తి ముందు ఎవరు సరిపోరు
- రోజుకో వేశం వేస్తూ ప్రజలను మభ్యపెట్టే మాయగాళ్లను నమ్మొద్దు
- కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలకు మీ రంజిత్‌రెడ్డిని గ్యారంటీంగా వుంటా
- దేవుడి పేరుతో పబ్బం గడిపే వారికి ఈ ఎన్నికల్లో బంగం తప్పదు
- చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం రంజిత్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) : శంషాబాద్ మండలం పెద్దశాపూర్ ఎస్వీరెడ్డి గార్డెన్‌లో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డి మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంజీత్‌రెడ్డితోపాటు ఆయన సతీమణి సీతారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అభ్యర్థి రంజీత్ రెడ్డి మాట్లాడుతు... చేవెళ్ల మహిళా శక్తి ముందు ఎవ్వరు సరిపోరు కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో మహిళా శక్తి గెలిపించబోతుందని మీ అందర్ణి చూస్తే తెలుస్తుదన్నారు. మచ్చలేని రంజీత్‌రెడ్డిపై కొందరు అనవసరమైన అభియోగాలు వేస్తున్నారు వారికి నేను ఒకే సమాదానం చెపుతున్నా... దమ్ముంటే అభియోగాలు, ఆరోపణలు కాదు ఆధారాలతో నాముందుకు చర్చకు రావాలని సవాల్ చేశారు. రాజకీయంగా రంజీత్‌రెడ్డిని ఎదుర్కోలేక ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోణా సమయంలో నిత్యం ప్రజలతోనే వుండి వారికి సేవలందించిన రంజీత్‌రెడ్డిపై చిల్లర మాటలు మాట్లాడేవారికి నేను ప్రశ్నిస్తున్నా మీరు కష్టకాలంలో చేవెళ్ల ప్రజలను ఒదిలేసి ఎక్కడికి పోయారో చెప్పాలి, ఇప్పుడు రోజుకో వేశం వేస్తు ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రేస్‌పార్టీ ఆరుగ్యారంటీలు అమలుచేసి తీరుతుంది, నేడు మహిళలకు బస్సు సౌకర్యం కల్పించి మధ్యతరగతి మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలంటే కాంగ్రేస్‌తోనే సమమైన న్యాయం జరుగుతుందన్నారు. మహిళలు విధ్యావంతులైతే దేశం పురోగమిస్తుదన్నారు అందుకు ప్రతిమహిల చరుదువుకోవాలి వారి పిల్లలను చదివించాలన్నారు.

మిగతా 2లో

# వరి కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః వరి కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యంమును సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు.

మిగతా 3లో

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

## - పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లాప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 16): పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు.పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ పై మంగళవారం రాజేందర్ నగర్ ఆర్ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయం లో ఏప్రిల్ 18వ తేది నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు.మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జూన్ 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం కింద చేవెళ్ల,

రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, పరిగి,

వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్లు వస్తాయని తెలిపారు. 7 నియోజక వర్గాలలో 29 లక్షల 28 వేల 186 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. 2 వేల 824 పోలింగ్ కేంద్రాలు, 53 సహాయక పోలింగ్ కేంద్రాలు మొత్తం 2 వేల 877 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది 13 వేల 443 మంది పీవోలకు ఏపీవో, ఓపిఓలు ఉన్నారని తెలిపారు.

మిగతా 2లో

### చేవెళ్లలో అభివృద్ధిని చూడండి

# అభ్యర్థినీ...చూడండి







**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళా శక్తి అనేవిదంగా భారీఎత్తు మహిళలు ఓటువేసి భారీ మెజార్టీతో మీ రంజీత్‌రెడ్డిని గెలిపించాలన్నారు. తెలంగాణ ఆరుగ్యారంటీలతోపాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 5గ్యారంటీలు నారీన్యాయం, యువన్యాయం, రైతున్యాయం, శ్రామికన్యాయం, సామాజికన్యాయం ఇవి అమలు కోసం మీరంజీత్‌రెడ్డి గ్యారంటీగా వుంటానని తెలిపారు. దేశంలో పౌరులను తప్పుత్రోవ పట్టించి లబ్ది పొందుదామనునే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అభివృద్ధిని చూడండి అభ్యర్థిని చూడండని కాంగ్రెస్ పార్టీని గెలిపించండని పలుపునిచ్చారు. రాముడు,గుడ్డిఅని ప్రజలను రెచ్చగొట్టే వారిని నమ్మకుండా ప్రజలకు గ్యాంటీయైన కాంగ్రెస్ పార్టీకి ఓటేసి భారతదేశ భవిష్యత్తును నిర్మంచుకుందామని చేవెళ్ల పార్లమెంటు యువతకు పిలుపునిచ్చారు. దేవుడందరివాడు దేవుడిపేరుతో రెచ్చగొట్టాలనే వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. చేవెళ్ల పార్లమెంటు మహిళామణులకు అక్కాచెల్లెలకు నేను ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మీరంజీత్‌రెడ్డిని గెలిపించుకోండి మీంట్లో సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, సర్పంచ్ చంద్రశేకర్, మండల కాంగ్రెస్ నాయకలు, సిద్ధేశ్వర్, మహేందర్, లక్ష్మయ్య, కోటేశ్వర్, వివిద గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించండి

**మొదటిపేజీ తరువాయి...** గతంలో ఉన్న బిజెపి వేరు ఇప్పుడున్న బిజేపి వేరని ఇప్పుడు విషపూరిత బిజేపని మతం మందు ను రుద్ది ప్రజలను విషపూరితులుగా చేస్తూ ప్రజలపై అదిక దరలు పెంచిజీఎస్టీ పేరుతో సామాన్యుడు కనీసం ఓటల్

భోజనంకూడా చెయ్యని పరిస్థితి దాపురించిందనీ ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాననీ చేతులు దులుపుకున్నారనీ .లౌకిక రాజ్యా పాలన ఇస్తామన్న కాంగ్రెస్ పారీ టనీగెలిపించాలనీ ఆయన కోరారు.నియేజకవర్గంలోని రొడ్లు పూర్తిగా శితిలావస్థకు చేరాయనీ,రోడ్లు,ప్రాజెక్టులు, రింగ్‌రొడ్డువంటి మొదలగు అభివృద్ధి పనుల కోసం 4 వేల కోట్ల రూపాలు మంజూరి మన సి.ఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారనీ ఎన్నికలు పూర్తికాగానే పనులు ప్రారంభిస్మానీ ఆయన తెలిపారు.నన్ను గెలిపించిన మాదిరిగానే ఎంపపిగా రంజిత్‌రెడ్డిని గెలిపించాలనీఆయన కార్యకర్తలకు సూచించారు.నా అవనీతి నిరూపిస్తే ఎన్నికనుండి తప్పుకుంటా రంజిత్‌రెడ్డినన్ను కొందరు కావలుచుకొని దుష్ప్రచారాలు చేస్తూన్నారనీ, అంగన్‌వాడి గుడ్లు,దాణా అంటు లేనిపోనివాటిని తనపై రుద్దుతున్నారనీ నాఅవినీతిని నిరూపిస్తే స్పీకర్ ప్రసాద్‌కుమార్ సాక్షిగా ఈ ఎన్నికనుండి తప్పుకుంటాననీ ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి పేర్కోన్నారు.నేను అక్రమార్గంగా సంపాదించినట్లు రుజువు చేస్తే ప్రసాద్‌కుమార్ ఎవ్వరికి చెప్పితే వారికి నాయావదాస్తీని రాసిస్తాననీ ఎంపి అభ్యర్తి రంజిత్‌రెడ్డి హామీ ఇచ్చారు.నిజమైన అభ్యర్తి అని నమ్మి నన్ను గెలిపించండి అహోర్నిశలు మీవెన్నంటి ఉండి మీకు సేవ చేస్తాననీ రంజిత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కొండల్‌రెడ్డి, రామేశ్వర్, సుభాష్ యాదవ్, మైపాల్‌రెడి, సురేశ్, రాచన్న రాములుయాదవ్,పార్టీ అద్యక్షులు రవిందర్, పస్సీ,తదితరులు ప్రసింగించారు.

### శ్రీ సీతారామ కళ్యాణ మహొూత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేసిన పీఠాధిపతి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 16): శ్రీరామనవమి సందర్బంగా నేడు తుర్క యం జాల్ మున్సిపాలిటీ, కమ్మగూడ 23వ వార్డు, లక్ష్మీ నగర్ కాలనీలోని రామాల యంలో జరుగుతున్న శ్రీ సీతరా ముల కళ్యాణ మహోత్సవం ,మరియు సాయంత్రం 6:00 గంటలకు జరుగుతున్న భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొనాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, రోడ్ అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు హనుమాన్ పీఠాధిపతి జయరాం గురుస్వామి, డాక్టర్ రాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

- పంచాయతీ కార్యదర్శులతో సమావేశం
- నీటి సరఫరాలో అంతరాయం కలుగొద్దు
- నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయ్
- ఎంపీడీ ఓ నరేందర్ రెడ్డి ఆదేశాలు జారీ



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): యాచారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ అధికారి ఎస్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో అధికారులు మాట్లాడుతూ... వేసవి దృాఎష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య నివారణకై అనుసరించవలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా డివిజన్ అధికారులు రాజు. ప్రియాంక అందుబాటులో ఉంటారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లో లోపాలు ఉన్నట్లయితే వెంటనే సరి చేసుకోవాలని కోరారు. గ్రామాలలో స్పెషల్ అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పర్యటించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీలో పిడబ్ల్యూఎస్ మోటార్స్ ద్వారా నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని మండల అభివృాఎద్ధి అధికారి నరేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప. పంచాయతీ మహమ్మద్ హుస్సేన్. ఎం పి ఓ ఉమారాణి. ఆర్ ఐ రామకృాఎష్ణ. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య





తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 16): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే పేదలకు సంక్షేమం సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి సుమారు 500 మంది కార్యకర్తలతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కేవలం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు కనుమరుగైపోతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృా ఎద్ధిని చూసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సమన్యాయం జరుగుతుందని, సంక్షేమం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అయన తెలిపారు.అనంతరం అయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్,గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐల్లయ్య ,పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి,కొత్తకుర్మ కుమార్, నోముల కృాఎష్ణ గౌడ్, తాటి చెట్టు అశోక్ గౌడ్, మేతరీ దర్శన్,గుండ ధనరాజ్, మేతరీ శంకర్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి...** సెక్టోరల్ అధికారులు 259 మంది ఉన్నారని ఒక్కో సెక్టోరల్ అధికారి 11 పోలింగ్ కేంద్రాలు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించి పీవోలకు ఏపీవో, ఓపిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్లకు మొదటి ర్యాండమైజేషన్‌నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 అందజేసి వారు ఓటు హక్కువినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉన్న దగ్గరే రిసెప్షన్ సెంటర్ కూడా ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం చేవెళ్ల లోని బండారి శ్రీనివాస్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ నందు ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ వద్ద స్ట్రాంగ్ రూమ్స్ కూడా ఉంటాయని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బారికేడ్లు, సివిల్ పనులు, కావలసిన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వృాఎద్ధులకు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు, అత్యవసర విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 డి అందజేసి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో , టీములు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి నగదు, మద్యం పంపిణీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నగదు 2 కోట్ల 61 లక్షల 31వేల 708, 4 లక్షల 18 వేల 700 విలువ గల 5.30కిలోల వెండి, 1 లక్ష 28 వేల 533 విలువ గల ఫ్యాబ్రిక్స్, 69 లక్షల 51 వేల 215 విలువ గల 12591.63 లీటర్ల మద్యం, 3కోట్ల 28లక్షల 99 వేల 481 విలువ గల 732.452 కిలోల డ్రగ్స్/నార్కోటిక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎఆర్ఓ లు జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుంది అని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సీ.సీ, సర్వేలెన్స్ బృాఎందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృాఎందాలను, వీడియో సర్వేలెన్సు బృాఎందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు.పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణలో పోలింగ్ నిబంధనలు, మాక్ పోల్ నిర్వహించే విధానం, పోలింగ్ రోజు నిర్వర్తించవలసిన విధులపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, పోలీస్ సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృాఎష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు తీరు పర్యవేక్షణకై జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీని నెలకొల్పామని తెలిపారు. 85 ఏళ్ళు పైబడిన వృాఎద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల లోపు, అంటే ఏప్రిల్ 22వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి వీటి సంఖ్య మారే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదుతో ప్రయాణించ వద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆ కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు.

# గుండ్లపోచంపల్లిలో ఆసుపత్రి సీజ్

- ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునే చర్యలు
- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ : రఘునాథ స్వామి







మేడ్చల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్,16): రాష్ట్ర వైద్య మండలి చైర్మన్ అదేశాల మేరకు, నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా, అల్లోపతి వైద్య చేస్తూ మందులు ప్రిస్క్రైబ్ చేస్తున్న నకిలీ వైద్యుల పై మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతోంది.ఎస్.హెచ్.ఓలు ఎఫ్.ఐ.ఆర్‌లు బుక్ చేసిన కేంద్రాలపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా, మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మేఘావత్ కవిత ప్రాక్టీస్ చేస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసింది.

ప్రజారోగ్యాన్ని కాపాడేందుకే చర్యలు....డి.ఎం.హెచ్.ఓ డా: రఘునాథ స్వామి:

అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి పత్రికలకు వివరాలు వెల్లడిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రథమ చికిత్స కేంద్రాన్నిసీజ్ చేసినట్టు వెల్లడించారు. జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.వో డాక్టర్: నారాయణ రావు, శ్రీరంగవరం పి.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్‌డాక్టర్: లావణ్య, గుండ్లపోచంపల్లి బస్తీ దవాఖామా వైద్య అధికారి శ్రీ హంస, మెడికల్ సిబ్బంది శ్రీనివాస్, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి, ఈ ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసినట్టు డి.ఎం.హెచ్.ఓ రఘు నాథ స్వామి వివరించారు.

## తాండూరులో నేడు మాంసం విక్రయాలు బంద్

### ఆదేశించిన కమిషనర్

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః
తాండూరు మున్సిపాలిటీ నేడు బుదవారం నాడు మాంసం విక్రయాలు బంద్ పెట్టాలని మున్సిపల్ కమిషనర్ విక్రమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఈ బంద్ విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మాంసం విక్రయాలు బంద్ పెట్టాలని సిబ్బంది చేత వ్యాపారులకు నోటీస్‌లు జారీ చేశారు. నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం నిధులతో బోరు ప్రెస్సింగ్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 16)ః మండల కేంద్రం లోనీ ముఖ్యమంత్రి నిధులతో ఒక్క లక్ష అరువై వెయ్యిలతో పాత బోరు ప్రెసింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మంజుల దస్తప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ఎండ కాలం లో ప్రజల కు వాటర్ ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి నిధుల తో బోరు ప్రెస్సింగ్ చేయడం జరిగింది అన్నారు. ఎండాకాలం ప్రజలకు వాటర్ వల్ల ఎలాంటి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి మంజుల దస్తప్ప వీరన్న కుర్మనీ కృష్ణ నర్సిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః వరి కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యంమును సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. పరిగి మండల కేంద్రంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2023-24 యాసంగి సీజన్ లో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలతో పాటు తూకం మిషన్లు, టార్పాలిన్స్ , గన్ని బ్యాగులు, తేమ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిసిఎంఎస్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



పరిగిలో స్ట్రాంగ్ రూం ను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

స్ట్రాంగ్ రూం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.... పరిగి పట్టణ కేంద్రంలోని ఖేల్ ఇండియా సెంటర్ లో ఈవీఎం, వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూంను మంగళవారం సందర్శించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

**తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**ః నస్కల్ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

పరిగి మండలం నస్కల్ గ్రామంలోని మంచినీటి సరఫరా పై మంగళ వారం గ్రామంలో పర్యటించి గ్రామస్తులను తాగునీటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలకు నేటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామంలో మంచినీటిని సరఫరా చేస్తున్న బావిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు గానే గ్రామంలో అందు బాటులో ఉన్న బోర్లు, చేతి పంపుల మరమ్మత్తు లను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## వీధి నాటకానికి విరాళం



దోమ, మేజర్‌న్యూస్ ( ఎప్రిల్ 16)ః దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో సంపూర్ణ రామాయణం వీధి నాటకంలో దోమ మండల్ పోతిరెడ్డిపల్లి ఎంపీపీ రాఘవేందర్ రెడ్డి సంపూర్ణ రామాయణం విధి నాటకానికి తన వంతు 15000 వేల రూపాయలు అందజేశారు. అలాగే దోమ మండల్ ఊటుపల్లి జర్నల్ సెక్రటరీ పట్లోళ్ల రాజేష్ రెడ్డి తన వంతు రూ. 5000 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే ప్రవీణ్ కుమార్ వి.వినోద్, బి మొగులయ్య,ఎం. జగన్, కే భీమయ్య,కే వెంకటయ్య,బోదెడి శ్రీనివాస రెడ్డి,బి.గోపాల్, బి. శ్రీనివాస్,కే.రవి, కే. అంజి,తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ నియోజకవర్గ ఎస్టి మోర్చా ఇన్చార్జిగా రాజు నాయక్



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః ఎంపీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ ఎస్టి మోర్చా ఇన్చార్జిగా ధారూర్ మండలానికి చెందిన రాజు నాయక్ నియమితులైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు నాకు నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలో నమ్మకంగా పనిచేసి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

### ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్...

★విధ్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వినతి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్16)ఃపెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో ఎస్సి కాలనీలో ఎలాంటి రక్షణ లేకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. అది గ్రామం లోని ఎస్సి కాలినిలో గృహ నివాసాలకు సమీపంలో ఉండటంతో అట్టి ట్రాన్స్ ఫార్మర్‌తో మూగ జీవాలకు,అక్కడ నివశించే మనుషులకు కూడా ప్రమాదమే కావున విద్యుత్ అధికారులు స్పందించి అట్టి ట్రాన్స్ ఫార్ ర్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

### వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉమాహారతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఏఫ్రిల్16)ః వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా 2022-23 ఐఏఎస్ బ్యాచ్ చెందిన ఉమా హారతి మంగళవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. సివిల్స్ ఫలితాల్లో ఆమె ఆల్ ఇండియా ర్యాంకర్-3 సాధించారు.

# మండలంలో బీఆర్ఎస్‌కు షాక్



- ముగ్గురు మాజీ సర్పంచులు కాంగ్రెస్ గూటికి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ః చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మంగళవారం మండలంలోని పలువురు బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్‌పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన కొత్త నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, ఊరెళ్ల సర్పంచ్ ఎండీ జహంగీర్, సింగప్పగూడ సర్పంచ్ రహీమాబేగం, సీనియర్ నాయకులు అలీ ఉన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, కుంచం కుమార్, పెంటయ్యగౌడ్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మంగళవారం 1997-98 పదవ తరగతి ఉన్నత పాఠశాల మీర్ ఖాన్ పేట్ లో నిర్వహించారు. 26 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో మరోమారు తిరిగి కలుసుకున్నారు. అలనాటి పూర్వవిద్యార్థులు నాడు విద్యార్థులుగా విద్యను అభ్యసించి వారు నేడు ఉన్నత చదువులు చదివి పెరిగి పెద్దయి ఆత్మీయ సమ్మేళనంతో నేడు ఆనాటి విద్యార్థులుగా మారిపోయారు. నాటి మధురజ్ఞాపకాలను నెమరవేసుకుంటూ గత స్మృతులను వేదికపై పంచుకున్నారు. సరస్వతి దేవి పూజతో కార్యక్రమం ప్రారంభమై సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మొక్కి గురుభక్తిని చాటుకునే విధంగా శాలువాతో సత్కారించి సరస్వతి మాత చిత్రపటాన్ని బహుకరించారు. మీ పిల్లలకు విలువ నేర్పండి....పిల్లలకు విద్యతో పాటు విలువలు నేర్పించాలని పూర్వ ప్రధానోపాధ్యాయులు జంగయ్య నాటి పూర్వవిద్యార్థులకు సూచించారు. ఆత్మీయ సమ్మేళనం అనంతరం ఆయన మాట్లాడుతూ.... నాడు మీరు క్రమశిక్షణతో విద్యనభ్యసించారని, ప్రణాళికబద్ధంగా విద్య నేర్చుకున్నారని తెలిపారు. ఉన్నత విద్యను చదివి ఉద్యోగాలు పొందడం, వ్యాపారం, వివిధ రంగాల్లో ప్రావీణ్యం కనబర్చి ఉన్నత శిఖరాలకు ఎదిగిన మిమ్మల్ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం లేదని నాటి విద్యార్థిని, విద్యార్థులైన మీరు విలువలు పాటించారని పేర్కొన్నారు. నేడు స్మార్ట్ ఫోన్ లు ,సోషల్ మీడియా వచ్చిందని, ప్రస్తుత విద్యార్థులు విలువలు పాటించడం లేదన్నారు. . ప్రస్తుతం మీరు తల్లిదండ్రులుగా మారారని, మీ పిల్లలతో స్నేహంగా ఉంటూ నైతిక విలువలు నేర్పుతూ ఉన్నతమైన విలువలు పెంపొందింపజేయాలన్నారు. అదేవిధంగా గురువులను ఆత్మీయ సమ్మేళనంలో జ్ఞాపికలతో సన్మానించడం చూశాను అని, ఈ గురుభక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులను నా 22సంవత్సరాల అధ్యాపక వృత్తిలో ఎన్నడు చూడలేదన్నారు. ఇది నా జీవితంలో అత్యంత మధురజ్ఞాపికం అని తెలిపారు. ఉపాధ్యాయులు సూర్యనారాయణ , ప్రభాకర్ రావు, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటేశం, కిషన్ రెడ్డి , విజయభాస్కర్ రాజు, రమాదేవి , విద్యార్థిని విద్యార్థులు పాల జనార్ధన్, దేరంగుల వెంకటేష్, కానుగుల గోవర్ధన్, కాకి గణేష్, రామచంద్రయ్య, జహంగీర్ పాష, సతీష్, యాదయ్య, అమరేందర్ రెడ్డి, వెంకటేష్, రాము, మల్లేష్, పర్వతాలు, చక్రపాణి, జంగయ్య,శేఖర్, రమేష్, శ్రీకాంత్ శ్రీనివాస్, కల్పన, నీలిమా, కవిత, స్రవంతి, ధనలక్ష్మి, రజిత ,సరిత ప్రసన్న లత తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ 15 సీట్లు లక్ష్యంగా పనిచేయాలి

- బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 సీట్లు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సి వై ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు...... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో సగం వరకు పూర్తి చేసిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి నిజాముద్దీన్ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, దీప భాస్కర్ రెడ్డి ఏనుగు జంగారెడ్డి, ఎల్మెట్ అమరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే బలం

కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్16):కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, పార్టీకి కార్యకర్తలే బలం అని అన్నారు టిపిసిసి కార్యదర్శి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి. చేవెళ్ల పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధి ఆల్మస్ గూడా గ్రామంలో నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, బూత్ స్థాయి నుంచి అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడాలని,అప్పుడే మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నియోజకవర్గం ఇన్చార్జి నిజాముద్దీన్,బడంగ్ పేట్ ఇన్చార్జి,బోక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి,బంగారు సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి,నవారు మల్లారెడ్డి, వెంకటేష్,వంగేటి మధుసూదన్ రెడ్డి,అచ్చన్న శ్రీనివాస్ మరియు కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం : కటికల శ్రీహరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 16): గత పదేళ్ళలో మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసిన దేమ్మి లేదని భారత్ జోడో అభియాన్ మహేశ్వరం కమిటీ సభ్యులు కటికల శ్రీహ రి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రాంలో భారత్ జోడో మహేశ్వరం కమిటి సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటికల శ్రీహరి మాట్లాడుతూ...అణగారిన వర్గాల జీవితాలకు చదువు అనే ఆయుధాన్ని ఇచ్చి బ్రహ్మణీయ దొపిడి పడిన నుండి పూలే కాపాడారని గుర్తు చేశారు. తొలి సామాజిక విప్లవ కారుడు పూలే అని అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛ, సమాన త్వం సోదరభావం సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందిస్తున్న అందిచాలని అన్నారు. డాక్టార్ బిఆర్ అంబే ద్కర్ రాజ్యాంగాన్ని మనకు అందిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజి నర్సింహ్మా, కె తిరుపతి, సభాష్, నర్సింహ్మా, జంగయ్య, ఏపురి నర్సింహ్మా శ్రీకాంత్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకోండి

- పలు కాలనీలో నీళ్లు మంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు
- బడంగ్పేట్ 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఉన్న ఇళ్లలో బోర్వెల్స్ భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని బడంగ్పేట్ 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్జ గంటి అర్జున్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం నాడు ఆయన వినతి పత్రంలో శ్రీ మారుతీ నగర్ సప్తగిరి ఎన్మేవ్ వసంత విహార్ ఒకటి వసంత విహార్ 2 చంద్రవిహార్ జర్నలిస్ట్ కాలనీ నైన్ వాల్స్ కాలనీలలో విపరీతమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, ఈ కాలనీలలో కృష్ణ నీళ్లు సరఫరా అందుబాటులో లేని పరిస్థితి ఉంది కావున కాలనీవాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని వారి దాహార్తిని తీర్చేందుకు మునిసిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలనీ బి ఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ ఎస్ అర్జున్ కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**• రోడ్ల పక్కన ఉండే బెల్ట్‌షాపులను గుర్తించి వెంటనే తొలగించాలి • మున్సిపల్,పట్టణాల్లో ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి • జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి,పక్కన ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 16):రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సుహాల్‌లో జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి గత మూడు సంవత్సరాలుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న 16 బ్లాక్ స్పాట్స్ ను ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రమాదాలు జరగడానికి కారణాలను తెలుసుకోవాలని సూచించారు.రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలుగా అంబులెన్స్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లోని దవఖానాల్లో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారిపై నిఘాను పెంచాలని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్లయితే కేసులు నమోదు చేసి వారి లైసెన్స్ ను తప్పనిసరిగా రద్దు చేసేలా ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రోడ్ల పక్కన ఉన్న బెల్ట్ షాపులను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు.పోలీస్ , రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివిధ వాహనాల తో పాటు పాఠశాలల్లో అద్దెకు తీసుకొని నడిపిస్తున్న బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ లైసెన్సులను తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు.పట్టణ, మున్సిపల్ కేంద్రాల్లో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పాలనపరమైన మంజూరు ఇస్తామని తెలిపారు.మున్సిపల్ కూడళ్ళల్లో సీసీ కెమెరాలు, సూచిక బోర్డుల ఏర్పాటుకు కావలసిన నిధులకై ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.రహదారుల్లో బ్రిడ్జిలను గుర్తించే విధంగా రేడియంతో కూడిన సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్స్ వంటివి ఎప్పటికప్పుడు సరి చూసుకున్నట్లయితే కొద్ది మేరకైనా ప్రమాదాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.రోడ్ల పైన రైతులు తాము పండించిన పంటలను నూర్పిల్లు (కల్లాలు) చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇట్టి ప్రమాదాలపై కూడా రైతుల్లో అవగాహన కల్పించి కల్లాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్ల మరమ్మతులను చేపట్టాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, డి ఎం హెచ్ ఓ పల్వాన్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఇంజనీర్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సెక్టార్ అదికారులు తమ తమ పోలింగ్ కేంద్రాలను సందర్శించి నివేదికలు ఇవ్వాలి

**• తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి**



శిక్షణ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నా ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సెక్టార్ అదికారులు అందరు తమ తమ పోలింగ్ కేంద్రాల ను సందర్శించి అక్కడి పరిస్థితులకు సంబంధించి నివేదికలు ఇవ్వాలి అని తాండూరు సహాయ రిటర్నింగ్ అధికారి ఎం శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నాడు రెండవ రోజు జరిగిన సెక్టార్ అదికారుల శిక్షణ ప్రోగ్రామ్ కు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 26మంది సెక్టార్ అదికారులు తమ తమ పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాల గురించి నివేదికలు ఇవ్వాలి అని ఆయన అన్నారు. 26మంది సెక్టార్ అదికారులతో పాటు మరో ఇద్దరిని రిజర్వు లో పెట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు తరాసింగ్, కిషన్, వెంకటేష్, మునిరొద్దిన్, ఉప తహశీల్దార్ లలిత, మాస్టర్ ట్రైనర్స్ బస్వరజ్, మృతంజయ స్వామి, తదితరులు ఉన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ దగ్గర కేంద్ర బలగాలతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ దగ్గర భద్రతా ఏర్పాట్లను వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ మంగళవారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు.

# రక్త దానం ప్రానదానంతో సమానం

**• పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి**



రక్త దానం చేస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్.



రక్త దానం చేసిన ఎస్సైకు గ్లూకోజ్ అందిస్తున్న డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): రక్త దానం ప్రాణ దానంతో సమానమని పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి అన్నారు. మంగళ వారం పరిగి పట్టణంలోని ఏబీఎస్ ప్లాజా లో పోలీసుల ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రస్తుత సమాజంలో రక్తం ఎంతో విలువైనదని, సకాలంలో రక్తాన్ని దానం చేస్తే ఎందరో ప్రాణాల్ని కాపాడవచ్చున్నారు. అదే ఉద్ధ్యేశంతో పరిగే సబ్ డివిజన్ పోలీసు ఆధ్వర్యంలో తమ వంతుగా చిన్న సహాయం చేయాలని సంకల్పించి వికారాబాద్ జిల్లా పోలీసు పర్యవేక్షణ అధికారి శ్రీ. ఎన్. కోటి రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పిలుపు మేరకు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన పరిగి సబ్ డివిజన్ లో పనిచేసే పోలీసులు మరియు వివిధ పార్టీల నాయకులు, యువత ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పరిగి పట్టణంలో ఎన్నికల విధులు నిర్వహించుటకు వచ్చిన ఐటిబిపి జవాన్లు కూడా హాజరై వారు కూడా రక్తాన్ని దానం చేశారని వారిని కూడా అభినందించారు. ఈ రక్త దాన శిబిరంలో అందరు కలిసి సుమారు 233 యూనిట్ల రక్తాన్ని ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ. ఎన్. శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, పరిగి ఎస్సై ఎం. సంతోష్ కుమార్, చన్ గోముల్ ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి, కులకచర్ల ఎస్సై డి. అన్వేష్ రెడ్డి, దోమ ఎస్సై జి. ఆనంద్ కుమార్, కొడంగల్ ఎస్సై సిహెచ్. భరత్ రెడ్డి, బొం రాస్ పెట్ ఎస్సై ఎండి. రావుఫ్, దౌల్తా బాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై సంతోష్ కుమార్ కు ప్రశంస పత్రం అందిస్తున్న పరిగి సీఐ శ్రీనివాస్

# కళల పునరుద్దరణకు ప్రోత్సాహం

**• దోమ జెడ్పీటీసీ నాగి రెడ్డి**



దోమ,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 16):
అంతరించి పోతున్న కళల పున రుద్దరణకు తగిన ప్రోత్సాహం ఉంటుంది అని దోమ జెడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి అన్నారు. ఊటు పల్లిలో ఆడుతున్న మహా రామాయణం అటకు వైస్ ఎంపీపీ మల్లేశం దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి పార్టి అధ్యక్షులు గోపాల్ గౌడ్ లతో కలిసి హాజరు అయ్యి పది వేల రూపాయల ఆర్ధిక సహాయం చేశారు.ఈ సందర్భంగా కళాకారులను అభినందించారు. మాజీ సర్పంచ్ నర్సింలు పార్టీ నాయకులు శ్రీకాంత్ కిట్టు మల్లారెడ్డి శేకర్ రెడ్డి ఎల్లయ్య హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు**

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): పాలమూర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవలే తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేతలు ప్రకటించిన గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ మాయ మాటలను నమ్మరాదని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి పాలమూర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ



కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : డీడబ్ల్యూవో పద్మజారమణ

## -ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) :ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీడబ్ల్యూవో పద్మజారమణ అన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శోభరాణి ఆధ్వర్యంలో ఆర్డీవో సాయిరాం సమక్షంలో భారత ఎన్నికల కమిషన్ ఓటు హక్కుపై అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వృద్దులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో వీల్‌చైర్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బెడ్‌రెస్ట్ ఓటర్లు ఇంటి వద్దనే ఓటు వేయాలనుకుంటే 12డి ఫాం దరఖాస్తు చేసుకున్న వారు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.... ఓటు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐకేబీ, ఏపీఎం, సీనియర్ సిటిజన్లు, ఓటర్లు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన చటరి దశరథ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) : ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, ఉద్యమనాయకుడు బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ జన్మదినం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మంగళవారం ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా కేసీఆర్ దశరథ్‌కు కండువా కప్పి ఆశీర్వాదించారు. పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.

# 18న బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

- ముఖ్య అతిధులుగా హాజరవనున్న మాజీ మంత్రి కేటిఆర్, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌లు
- సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ శ్రేణులంతా తరలిరావాలి : బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ విధానాలతో విసుగుచెందిన ప్రజలంతా రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కే మద్ధతివ్వనున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆధరాభిమానాలతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌తో పాటు తెలంగాణలో భారత రాష్ట్రసమితి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయడైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు అంబల్ల జంగయ్యగౌడ్ , సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డిలతో కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో గులాభి జెండాను మరోమారు ఎగురవేసేందుకు ఈనెల 18న కొత్త గేట్ సమీపంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నియోజకవర్గ అధినేత ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1-30గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌లు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ కమిటీలతో పాటు పార్టీ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏమిరెడ్డి పిలుపునిచ్చారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్16):ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని అన్నారు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ శూర్ అనే తీమ్ తో మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ మరాఠా భవన్ లో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు కమిషనర్.ఓటర్ల అందరిచే ప్రతిజ్ఞ చేయించి,మరాఠా భవన్ నుండి జల్ పల్లి బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.కుల,మత, ప్రాంత,లింగ,జాతి,భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని,కాబట్టి అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ కమిషనర్,ఏవో, డిఎంసి,మేనేజర్,వార్డ్ ఆఫీసర్స్,శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,నూతన ఓటర్లు పాల్గొన్నారు.

# సీబీఐటీలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం






గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) : పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటు వేసి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. గండిపేట్ సీబీఐటీ కళాశాలలో పార్లమెంట్ ఎలక్షన్ 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులందరూ నూతనంగా ఓటు హక్కును పొందిన నేపథ్యంలో అందరూ ఓటు వేయాలన్నారు. ఎవరి బలవంతం, ఒత్తిడి లేకుండా, డబ్బులు తీసుకోకుండా మంచి వ్యక్తికి ఓటు వేసి మంచి సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీఈఈ నర్సింహ్మా, రాజు, మేనేజర్ యోగేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్, ఎలక్టోరల్ లిటరీ క్లబ్ కో ఆర్డినేటర్ జీఎన్ఆర్ ప్రసాద్, మెంబర్స్ కౌశిక్, సుప్రియ, హేమంత్, దిగ్ని, నీరజ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం : విద్యుశాఖ ఎస్ఈ కె.గోపయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 16): రైతులకు, గృహ వినియోగదారులకు నైణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ గోపయ్య తెలిపారు. మంగళవారం కందుకూరు మండలంలో దాసర్లపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ సరఫరాపై రైతులను అడిగి తెలుసున్నారు. అనంతరం కందుకూరు డీఈ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దాసర్లపల్లి తండాలో రైతులు పంట పోలాలు ఎండిపోయినట్లు ఎమ్మేల్యే దృషికి తీసుకరావడంతో రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్ళినట్లు తెలిపారు. జంగునాయక్,దాస్యనాయక్, లాలు నాయక్, భీమా నాయక్‌లకు ప్రతి ఒక్కరికి 20 గుంటల భూమి ఉందని, అన్నదమ్ములు ఎవరికి వారు బోర్ వేసున్నారని భూగర్భ జలం అడుగంటడంతో గత రెండు నెలల నుండి బోర్ బావులను ద్వారా నీరు రావడం రాక వరి పంట ఎండి పోయినట్లు రైతుల తెలిపినట్లు వారు వివరించారు. బీమా నాయక్ బోర్ బావిలో కొద్దిపాటి నీరు మాత్రమే వస్తుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వారికి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన విద్యుత్ అందించాడాని నిరంతరం విద్యుత్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలోడీఈ రాజారామ్‌రెడ్డి, ఏడీఈ కెవిఎన్ రెడ్డి, ఏఈ రమేష్ గౌడ్,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



# కొండాకు మాదిగల సంపూర్ణ మద్దతు

- మాదిగలకు సీట్లు ఇవ్వని కాంగ్రెస్‌కు తగ్గిన బుద్ధి చెప్తం
- ఎంఎస్‌పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న పి. ఆనంద్.

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 16)ః మాదిగల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్రంలో మళ్లీ బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి రావాలని, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి అయిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మాదిగల మద్దతు ఉంటుందని ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ తెలిపారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి. వికారాబాద్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కన్వీనర్ గుట్టకింది రవి కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పీ.ఆనంద్ మాదిగ హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో ఎస్సీ లకు అందించిన 15 శాతం రిజర్వేషన్లలో మాదిగలకు మరియు 57ఉప కులాలకు దక్కట్లేదని అందుకు ఆనేక కమిషన్ల ఆధారాలు ఉన్నాయని,ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ కై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని 70సంరాలు పరిపాలించిన కాంగ్రెస్ కనీసం మాదిగల అవేదనను చూడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. విశ్వేశ్వర్ రెడ్డి కోసం గ్రామ గ్రామాన వికారాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో ప్రచారం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ పేర్కొన్నారు. అందుకోసం నియోజకవర్గస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి ప్రచార కమిటీలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వందకు వందశాతం ఎమ్మార్పీఎస్ మద్దతుతో గెలవబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తనేం నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు గుమ్మడి మల్లేశం మాదిగ,డప్పు జగన్ మాదిగ, మాదిగ మహిళ విభాగం జిల్లా నాయకురాలు పుష్ప రాణి మాదిగ, పద్మమ్మ మాదిగ,జిల్లా విద్యార్థి నాయకులు శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

### కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు కొడంగల్ మండలంలో 41 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. కొడంగల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలు, రెవెన్యూ గ్రామ పరిధిలో మొత్తం 38657 మంది ఓటర్లు ఉండగా అందులో 19042 మంది పురుషులు, 19615 మంది మహిళలు, ఫారం-12 డీ దివ్యాంగులు, 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు 667 మంది ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవరెడ్డి
- మద్గుల్ చిట్టంపల్లిలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్



మద్గుల్ చిట్టంపల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్16)ఃబీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవరెడ్డి అన్నారు.మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్‌చిట్టంపల్లిలో గ్రామంలో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ హాయంలోనే దేశం అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోది తెలంగాణ అభివృద్ధి కోసం చాలా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థిని గె లిపిస్తే చాలా అభివృద్ధి చెందుతుందన్నారు.కావున పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బుస్సా శ్రీకాంత్,జిల్లా ట్రెజరర్ పోకల సతీష్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,పట్టణ జనరల్ సెక్రెటరీ కొప్పు అమర్,మద్గుల్ చిట్టంపల్లి బుత్ అధ్యక్షుడు సుభాని మల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి మల్కాజ్ గిరిలో తిరుగులేదు

### నాగారం చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్:బిజెపి పార్టీకి మల్కాజ్ గిరి పార్లమెంట్ పోరులో ఎవరు పోటీకాలేరని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చైర్మన్ చంద్రా రెడ్డి మున్సిపల్ పరిధిలోని బిఎన్ రెడ్డి కాలనీలో బిజెపి పార్టీ క్యాడర్ తో కలసి ప్రచారం నిర్వహించారు. కాలనీ ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని మోదీ నిర్ణయాలు, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బిజెపికి తిరిగే లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో కౌన్సిలర్ బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కి ఉద్యమ కారుడు అఫ్జల్ ఖాన్ రాజీనామా

- బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు విలువలేదు
- తెలంగాణ ఉద్యమ కారుడు అఫ్జల్ ఖాన్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుడు అఫ్జల్ ఖాన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా. మంగళవారం ఎట్టకేలకు మహ్మద్ అఫ్జల్ ఖాన్ బిఆర్ఎస్ పార్టీ కి, తన కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మంగళవారం శామీర్‌పేటలో అఫ్జల్ ఖాన్ విలేకరులతో మాట్లాడుతు తను బిఆర్ఎస్ పార్టీలో ఉంటూనే నాయకుల తప్పిదాలను పలుమార్లు తూర్పార పట్టానని, ఉద్యమ కారులకు న్యాయం చేయాలని గళం విప్పానని అన్నారు. గతంలో మేడ్చల్ ఉద్యమ కారుల మొదటి సమావేశం తన నివాసంలోనే ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేయగా అదిష్టానం పట్టించుకోలేదని తెలిపారు. ఉద్యమ నాయకులకు న్యాయం చేయక పోగా వారిని అవహేళన చేసే తప్పిదాలను బిఆర్ఎస్ నాయకులు చేశారని, అందుకే ఈ సారి ఈ పార్టీ బోల్తా కొట్టిందని అఫ్జల్ ఖాన్ తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నపుడు ఉద్యమ నాయకులను విస్మరించడమేందని అఫ్జల్ ఖాన్ ప్రశ్నించారు. ఏదేమైనా ఎన్నో తప్పిదాల కారణంగా పార్టీ అధిష్టానం చేతులు కాల్చుకుని కూచుందని,ఇక ఆకులు పట్టుకుంటే లాభం ఉండబోదని అఫ్జల్ ఖాన్ తెలిపారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అఫ్జల్ ఖాన్ తెలిపారు.

# అన్ని దానాల్లో కంటే అన్న దానం గొప్పది

### శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



శామీర్‌పేట,మేజర్ న్యూస్ (ఏప్రిల్16):అన్ని దానాల్లో కంటే అన్న దానం గొప్పదని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా ప్రతి మంగళవారం భక్తులకు అన్నదానం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంమైన శామీర్‌పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శామీర్‌పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకట్ రావు - రేణుక దంపతులు, వారి కుటుంబ సభ్యులు హరి స్వరూప్ - స్వరూప దంపతులు, జాహ్నవి అన్నదానం కార్యమాన్ని ఘనంగా నిర్వహించా రు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి,అమ్మ వారిని దర్శించుకున్నారు.



# ఈటెల గెలుపుకు డోర్ టు డోర్ ప్రచారం

### బీజేపీ కార్యకర్తలతో వనం దాస్ సాయిబాబా

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) : తెలంగాణ ఉద్యమకారుడు వనందాస్ సాయి బాబా మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామంలోని కాలనీలలో ఇంటింటి ప్రచారంలో గడపగడపకు వెళ్లి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# రక్తదాన శిభిరానికి విశేష స్పందన

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 16)ః పరిగి ఏబిఎస్ ఫంక్షన్ హాల్‌లో రక్తదానం శిభిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ ఎస్ఐ పరిగి సంతోష్ కుమార్, దోమ ఎస్సై ఆనంద్ కుమార్, దోమ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

● తెలంగాణ రాష్ట్ర సెక్రెటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు ● ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధనపు కార్యదర్శి సైదా, రవాణాశాఖ అధనపు కార్యదర్శి రామస్వామి,ఆర్థికశాఖ అధనపు కార్యదర్శి సుజాతలు ● వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహనీయుల కృషిని కొనియాడిన రాష్ట్ర అధికారులు


మహనీయుల జయంతి వేడుకల్లో అసోసియేషన్ నాయకులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): అట్టడుగువర్గాల అభ్యున్నతే ధ్యేయంగా మహాత్మాజ్యోతిబా పూలె, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంలు చేసిన కృషి మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధనపు కార్యదర్శి వి. సైదా, రవాణాశాఖ అధనపు కార్యదర్శి రామస్వామి, ఆర్థిక శాఖ అధనపు కార్యదర్శి సుజాతలు అన్నారు.మహనీయుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట సెక్రెటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం 5వ అంతస్తులో మంగళవారం మహనీయులైన మహాత్మాజ్యోతిబా పూలె, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సెక్రెటేరియట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సురేష్, కార్యదర్శి ఎ. ప్రేమ్, కోశాధికారి వంశీధర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల రాష్ట్ర అధికారులు సైదా, రామస్వామి, సుజాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహత్మా జ్యోతి బాపూలె, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడ్డవర్గా ల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహనీయులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెక్రెటేరియట్ అసోసియేషన్ సభ్యులు కైలాష్, శ్రీకాంత్, అలీ, పలువురు సెక్రెటేరియట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో పెండింగ్ ఫార్మ్స్ 25 వరకు పూర్తి చేయాలి

● ధాన్యం కోనుగోళ్లలో వేగం పెంచాలి

● టెలి కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్16):ఓటరు జాబితా నమోదులో పెండింగ్ ఫార్మ్స్ అన్ని ఈ నెల 25 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితాను తప్పులు లేని జాబితాగా రూపొందించాలని, పెండింగ్ ఉన్న ఫార్మ్స్ అన్ని క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 18 న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నందున జిల్లాలో ఎఫ్ఎస్‌టి , ఎస్ ఎస్ టి బృందాలు ఒక టీమ్ 8 గంటల చొప్పున 24 గంటలు పని చేసే విధంగా చూడాలని, జిల్లాలో ఉండే చెక్ పోస్టులను పూర్తిస్థాయిలో చెక్ చేసేందుకు సిబ్బంది డ్యూటీ లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల మదిరిగానే పార్లమెంట్ ఎన్నికలు ఏక్కడ ఏ సమస్య రాకుండా ఎన్నికల నిర్వహణ జరగాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నియోజకవర్గాల వారిగా ఏఆర్‌ఓలతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ధాన్యము కొనుగోళ్లలో వేగం పెంచాలని, మిల్లర్లు జాప్యం లేకుండా సిఎంఆర్ దాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా ,డెలివరీ జరగాలన్నారు. మిల్లింగ్ కెపాసిటిని బట్టి కొనుగోలు జరగాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, డిఎం,డిఎస్‌ఓ, తహసిల్దార్లు ప్రతి మిల్లును నిరంతరం పర్యవెక్షించాలని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఆర్ డి ఓలు వాసు చంద్ర, శ్రీనివాస్ రావు , డి ఎస్ ఓ సంబంధిత అధికారులు ఉన్నారు.

# అక్కడ కాంగ్రెస్‌కు ప్రజాదరణ లేదు.. ప్రజా బలం లేదు

● అమ్ముడు పోయే నాయకులు ఒకవైపు.. ప్రజలు ఒక వైపు... ● దేశంలో పేదల బ్రతుకులు మరింత బాగు పడాలంటే... కమలం గుర్తుకు ఓటు వేయండి
● మోడీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
● మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ షామిర్ పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజాధరణ లేదని, ప్రజా బలం కూడా లేదని, ఈ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దాని విలువ జీరో అవుతుందని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పేదవాళ్ల బతుకులు మరింత బాగుపడాలన్నా, దేశంలో సుస్థిర పాలన కొనసాగాలన్నా ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని ఈటల కోరారు. మంగళవారం షామిర్పేటకు చెందిన మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ఈశ్వర్ గౌడ్, పరమేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులకు బీజేపీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటలరాజేందర్ మాట్లాడుతూ..బీజేపీలో చేరితే త్యాగం చేసినట్టు లెక్కని త్యాగధనులకు, స్వార్ధపరులకు మధ్య ఈ పోటీ జరుగుతుందన్నారు. ప్రలోభాలకు డబ్బులు, బిల్లులు, పదవుల కోసం కాంగ్రెస్లో చేరుతుంటే బీజేపీలో మోడీ సనాతన ధర్మం కాపాడటానికి, దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి చేరుతున్నారన్నా రు. గతప్రభుత్వంలో కేసీఆర్ నాయకులను చేర్చుకుంటే ఎలా చేర్చుకుంటారని కొట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి రాగానే అదే పని చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయకపోతే నేరుగా అమలు చేసే బాధ్యత మోడీ ప్రభుత్వంతీసుకుంటుందన్నారు.


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటెల

**ఆరు గ్యారెంటీలు ఎక్కడ..?**

రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంపీ ఎన్నికలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు ఏమైనా సంబంధం ఉందా అని ఈటల ప్రశ్నించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మళ్ళీ కొత్త అవతారం ఎత్తారని మొత్తం 17 సీట్లు గెలిపిస్తే అన్ని హామీలు అమలు చేస్తా అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 40 సీట్లున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందా అని ప్రశ్నించారు. మోకాలికి బోడి గుండుకు ముడి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మేడ్చల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజాధరణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ యాదవ్, రామచందర్, సూరి, యోగి, కస్తూరి, నాగులుతదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన నాయకులు

# ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సాయిలాల్ నాయక్



రంగారెడ్డి జిల్లాప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 16): రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్టి మోర్చా అధ్యక్షుడిగా బానావత్ సాయిలాల్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంగళవారం ఎస్టి మోర్చా పూర్తి కమిటి నియామిస్తూ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సాయిలాల్ నాయక్ మాట్లాడుతూ.. తమ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలను కలుపు కోనిపోయి గిరిజన సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజన అధిక సంఖ్యలో ఓట్లు పడేటట్లు కృషి చేస్తానని అన్నారు.ముచ్చటగా మూడవ సారి ప్రధానమంత్రి నరేంద్ర మోడి గెలుపు కోసం గిరిజనలు కష్టపడాలని కోరారు.ఈ పదవితో నాపై మరింత బాద్యత పెరిగింద ని అన్నారు.ఈ నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బీజేఎంసీలో నీటి సమస్యలు లేకుండా చర్యలు : కమిషనర్ శరత్‌చంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శరత్‌చంద్ర

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం జలమండలి, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నీటి విడుదలలో సమయపాలన పాటించాలన్నారు. వాటర్ ట్యాంకర్లు, బోర్ వెల్ నిర్వాహణపై ఎలాంటి అలసత్వం వహించరాదని తెలిపారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రవీందర్‌రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ శివానంద్, డీజీఎం నారాయణ, డీఈఈ జీ.యాదయ్య, మేనేజర్ శ్రీనివాస్, ఏఈఈ రాజకుమార్, టెక్నికల్ ఆఫీసర్ ఎల్లమయ్య, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వాటర్ లైన్ మెన్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారులదే కీలక పాత్ర

## వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్


సెక్టోరల్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకమని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. మంగళవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టోరల్ అధికారుల విధులు, బాధ్యతలు అత్యంత ప్రధానమైనవి అన్నారు. ఎన్నికల్లో నిబద్ధతతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమ్యూనికేషన్ సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు రూట్ మ్యాప్ చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ ఏరియాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రతీ ఓటరు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సమావేశంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్‌లు, రెవెన్యూ అధికారులు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

## నంది వనపర్తిలో గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

- కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత న్యాయం
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి : ఎమ్మెల్యే రంగారెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 16): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృాఎషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో నంది వనపర్తిలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి. మరియు జోగి రెడ్డి తో వందమంది గులాబీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో లోకి శాలువా కప్పి ఆహ్వానించారు.బిలకంటి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... గత 5 సంవత్సరాలుగా బి ఆర్ఎస్ పార్టీలో పనిచేశాను. కానీ 5 సంవత్సరాలలో అనుకున్న పనులు చేయలేకపోయాను అని తెలిపారు. గ్రామాన్ని అభివృాఎద్ధి కొంత జరిగింది. భవిష్యత్తులో మరింత అభివృాఎద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు సంక్షేమ పథకలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరాను. కానీ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేయలేని పనులు మూడు నెలల్లో ఎలా చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఏ ప్రభుత్వానికైనా ఒక సంవత్సరం సమయం ఇస్తే గనక రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కునరసింహ. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వంతో పాటు ప్రజలంతా బాసటగా నిలువాలి

- మాజీ జడ్‌పిటిసిరవితేజ, ఇర్విన్ మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): దివ్యాంగులకు పాలక ప్రభుత్వాలతో పాటు ప్రజలంతా బాసటగా నిలిచి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా చూడాలని మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్‌లు కోరారు. దివ్యాంగులంతా ఆత్మన్యూనతకు లోనుకాకుండ పట్టుదల, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని వారు కోరారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతికి చెందిన 50 మంది దివ్యాంగులకు బిఆర్ఎస్ నాయకులు యారం జార్జిరెడ్డి సహకారంతో ఆర్టీసి రాయితీ బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి రవితేజ, మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్, బిఆర్ఎస్ నాయకులు జార్జిరెడ్డి, కడారి అల్లాజీయాదవ్, స్థానిక నాయకులతో కలిసి దివ్యాంగులకు ఆర్టీసి రాయితీ బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీకి సహకారం అందించిన జార్జిరెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులతో పాటు స్థానికులు కడారి మల్లయ్య, కంచుకట్ల రాము, కిరణ్, రాజు పాల్గొన్నారు.

## ఆటో దొంగ అరెస్ట్... రిమాండ్‌కు తరలింపు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్ బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా ఆటోలను దొంగతనం చేస్తూ తప్పించుకు తిరుగుతున్న కేటుగాడిని ఎట్టకేలకు బోరబండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భూపాల్ గౌడ్ తెలిపిన వివరాల మేరకు బోరబండ ప్రాంతంలో నివసించే ఏ రాజేష్ (27) ఎస్ వో గోపాల్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఇది ఇలా ఉండగా దొంగతనాలకు అలవాటు పడిన ఆయన మూడు ఆటోలు, ఒక బ్యాటరీ, ఒక ఆటో ఫ్రంట్ మిర్రర్ దొంగతనం చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితులు బోరబండ పోలీసులను ఆశ్రయించడంతో కేసును దర్యాప్తు చేయగా బోరబండ పెద్దమ్మ నగర్ ప్రాంతంలో నిందితుడును అరెస్టు చేసి అతని వద్ద నుండి ఆటోలు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భూపాల్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో మధుకర్ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాధవరం కాంతారావు, సుభాష్ చంద్ర బోస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు కర్ర గోపి, నర్వ పవన్, సత్తిరాజు గుప్తా, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలి.. వి.జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 33వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, భాషిపాక యాదగిరి నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులతో కలిసి జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్న మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్,టి.పి.సి.సి. ఏస్సీ సెల్ మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిత్ర కృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హ్యాండ్స్ చిన్నారులతోకల్సి మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ ఏలాంటి ఆడంబరం లేకుండా తన జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి, తన జన్మదినోత్సవ వేడుకలను అనాధ చిన్నారులతోకల్సి జరుపుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. అనంతరం అనాధ చిన్నారులతోకల్సి మిత్ర కృష్ణ సహా పంక్తి భోజనం చేశారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ముగ్గురు అభాగ్యులకు పునర్జన్మ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16): నాదర్గుల్ నివాసులు అబాకస్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మతిస్థిమితం లేని ముగ్గురు అభాగ్యులు రోడ్డుపై మాసిన బట్టలతో పెరిగిన జుట్టు గడ్డంతో పడవేసిన వ్యర్థాలను తింటూ వారి దీనమైన స్థితిని చూసి కార్యాలయానికి వెళుతున్న మర్రి శశాంక్ రెడ్డి చెల్లించి పోయారు. వారికి కొత్త జీవితాన్ని ప్రసా దించాలని సంకల్పంతో నాదర్గుల్ లోని మాతృదేవోభవ అనాధాశ్రమం టీం సహాయంతో ముగ్గురు అభాగ్యులను చేరదేసి ఆశ్రమంలో చేర్పించారు. వారికి పెరిగిన జుట్టు గడ్డాన్ని స్వయంగా తానే కత్తిరించి వారికి శుభ్రంగా స్నానాలు చేయించి కొత్త బట్టలు అందించి నూతన జీవితాన్ని ప్రసాదించడం జరిగింది. సమాజ సేవలో భాగంగా ముగ్గురు అనాధలను చేరదీసి వారికి నూతన జీవితాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి వారికి భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు విరివిగా ఉంటాయని శశాంక్ రెడ్డి తెలిపారు.

## హిందూ ధర్మాన్ని ప్రజలకు చూపిద్దాం

జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన చిక్కిరి శ్రీకాంత్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్16):ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏప్రిల్17 బుధవారం రోజున జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకను హిందూ సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు.అలాగే సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని ఆ యొక్క సీతారాముల ఆశీర్వాదం తీసుకొని,పల్లకి ఊరేగింపులో ప్రతి హిందు భక్తులందరూ కూడా పాల్గొనాలని కోరారు.హిందూ భక్తులే కాకుండా కుల మతాలకు అతీతంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క సీతారాముల కళ్యాణం వేడుకలు పాల్గొని,ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విచ్చలవిడిగా భూకబ్జాలు







బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహా నగరంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు రోజురోజుకు వారి ఆగడాలు వి ు తి వి ూ రి పో త ు న్నా య ు ని ఎక్కడపడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ భూమినీ గాని, జనప్రియ మహానగర్ బ్లాక్ నెంబర్ 5 సెల్లార్ లో కానీ ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే దాని కబ్జా చేస్తున్న వైనం ప్రజలు ముక్కుపై వేలేసుకుంటున్నారు. ఇదే విషయమై స్థానికులు ఎన్నిసార్లు మునిసిపల్ కార్పొరేషన్ కు కానీ మండల అధికారులకు కానీ ఫిర్యాదు ఇచ్చిన స్థానిక శాసన సభ్యురాలు కానీ ఫిర్యాదు స్వీకరించిన అధికారులు పట్టించుకోవడంలేదని , ఫిర్యాదులు ఇస్తే పనులు ఆగాలి కానీ వేగంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . స్థానిక జనప్రియ మహా నగర్ కాలనీలో మీర్పేట్ ప్రజా ప్రతినిధుల అండదండలతో ఈ కబ్జాలన్నీ కొనసాగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. దగ్గరుండి పనులు చేయిస్తూ బి ఆర్ఎస్ పార్టీలో ఉంటే ఎక్కడపడితే అక్కడ కబ్జాలు చేసుకోవచ్చు మనకు ఎవరు ఏమీ చేయలేరు ఎందుకంటే స్థానిక శాసనసభ్యురాలు అండదండలు పుష్కలంగా మనకు ఉన్నాయి అని కబ్జాదారులు భావిస్తున్నారు. ఇంకో పక్క స్థానిక కార్పొరేటర్ అండదండలు కూడా కబ్జాదారులకు ఉన్నాయని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అధికారులు ఈనాటికైనా స్పందించి భూ కబ్జాదారులను చట్టే పర్యంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనప్రియలో సెల్లార్లు పార్కింగ్ లేదా పార్టీ కార్యాలయం ఆఫీస్ కు అని చెప్తు కబ్జా చేస్తున్నారు. స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ ఘనవిజయం తథ్యం



**-కల్వకుర్తి నియోజకవర్గ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ ఇందిరా శోభన్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇస్తామని కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకమిటీ కల్వకుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇందిరా శోభన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కడ్తాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన, ప్రజాసంక్షేమ పాలన నడుస్తున్నదని, తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాకు పోటీ కాదని, మాకు అసలైన పోటీ బీజేపీ పార్టీ అని అన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ తన మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కి ఈ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలచేతిలో తగిన గుణపాఠానికి గురైనట్లు విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తె చ్చి బిజెపిని గద్దె దించనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక చెట్టు కొమ్మలే అని విమర్శించారు. బిజెపికి ఓటేసినా , బీఆర్ఎస్‌కు వేసినట్టేనని, బిఆర్ఎస్‌కు ఓటు వేసిన బీజేపీకి వేసినట్టేనన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి సామాన్య ప్రజలను అంధకారంలో నెట్టి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. ఇప్పటికీ గత ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో పది శాతం కూడా పూర్తి చేయని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు కొత్త మేనిఫెస్టో ప్రకటించి ప్రజలను మరింత మోసం చేయజూస్తున్నట్లు ఇందిరా శోభన్ విమర్శించారు. కేంద్రంలో రెండు సార్లు బిజెపికి ఓటు వేసి మోసపోయామని భావిస్తున్న ప్రజలంతా ఈసారి చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేడిని ఎలా గద్ద దింపామో కేంద్రంలో కూడా మోడీని గద్ద దించి ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులతం కృషి చేస్తామని అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుక ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా కష్టపడ్డారో ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడ కష్టపడి నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, కో ఆప్షన్ సభ్యులు జంగిర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు బీచ్యా నాయక్, వెంకటేష్,, మాలే మల్లేష్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, హన్మ నాయక్, రాంచందర్ నాయక్, జహంగీర్ అలీ, శంకర్, బుచ్చయ్య, వెంకటేష్,భానుకిరణ్,క్యామ రాజేష్, రాజేందర్ గౌడ్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో పుడమి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- ఫీజులు కడితే గాని.. హాల్ టిక్కెట్లు ఇవ్వం - ఫీజులు చెల్లించి.. తర్వాత మాట్లాడండి - విద్యార్థి తల్లిదండ్రులపై సిబ్బంది దౌర్జన్యం**

**- ఫీజులు కట్టకపోతే విద్యార్థులు ఆరుబయట - మండల విద్యాధికారికి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత... తాండ్ర రవీందర్**

**- ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు - ఎంఈఓ వెంకట్ రెడ్డి**





యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 16): యాచారం మండల కేంద్రంలో పుడమి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... గతంలో పుడమి స్కూల్ అంటేనే పేద విద్యార్థుల చదువుల తల్లి.. దేవాలయం తో పోల్చారు. కానీ ప్రస్తుతం సుమారు 3 సంవత్సరాల నుండి విద్యార్థులపై ఫీజుల పేరుతో పేరెంట్స్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రశ్నిస్తే ముందు డబ్బులు కట్టండి. ఆ తర్వాత మాట్లాడండి అంటూ వార్నింగ్ ఇస్తున్నారు. ఫీజుల పేరుతో పిల్లల్ని బయట కు పంపిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధిక ఫజు వస్తువులపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజులు కడితే గాని హాల్ టిక్కెట్టు ఇస్తాము అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన తప్పు పట్టారు. పుడమి స్కూల్ సిబ్బందితో మాట్లాడితే మా యజమాన్యం విద్యార్థుల చదువు కంటే ఫీజులే ముఖ్యమని తల్లిదండ్రులతో సవాలు విస్తృాఎతున్నారు. డప్పులు ఉంటేనే ప్రైవేట్ పాఠశాలలు చదివించండి. లేకపోతే ప్రభుత్వ పాఠశాలలో చదివించుకోండి. అని తేల్చి చెప్తున్నారు. ఆ స్కూల్లో ప్రిన్సిపాల్ గాని. యజమాన్యం డబ్బుకి ప్రాధాన్యతనిస్తున్నారు. నాణ్యతలేని ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నారు. చూసి చూడనట్టుగా ప్రభుత్వ విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రవేట్ పాఠశాలలో యజమాన్యాలు అధిక ఫీజులు పెంచి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం పరంగా చర్యలు ఉంటాయని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి అన్నారు. మా దృాఎష్టికి సమస్యలు వచ్చిన వెంటనే ప్రైవేటు పాఠశాల యజమాన్యాలతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృాఎష్ణ. మాజీ ఉపసర్పంచ్. పల్లవు నరేష్. పత్తి కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి జడ్పిటిసి ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన జటావత్ భీమానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 15న రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం ఉదయాన్నే మైసిగండి చేరుకొని భీమానాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తన కుమారుడి పేరిట ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ భీమానాయక్ సహృదయుడని, అయన మరణం మైసిగండి గ్రామానికి తీరనిలోటు అన్నారు. అదే విధంగా భీమా నాయక్ కుటుంబీకులకు మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు, నాయకులు హరియా నాయక్, గోపాల్, శ్రీను, ఛత్రు, శ్రీను, రాజా తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీరామనవమి...

**★దేవతల గుట్ట శ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి శ్రీనివాసరెడ్డి**

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16): మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవతల గుట్ట శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు 45 నిమిషాలకు శ్రీ రామచంద్ర మూర్తి సీతామహాలక్ష్మి ల వివాహము జరగనుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ మండల్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నున్న దేవతల గుట్ట పై శ్రీ సీతా రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవాలు కళ్లెం సంజీవరెడ్డి,కళ్లెం ప్రకాశ్ రెడ్డి, కళ్లెం భారతి, కళ్లెం నిరంజన్ రెడ్డి లా ఆధ్వర్యంలో జరుగును,అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించాలని మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన వితరణ కూడా ఉంటుందని దేవతల గుట్ట స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సమ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీ హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా జరుగుతాయని తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్16):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,ఘట్కేసర్ మండలం,గోర్రంల గ్రామానికి చెందిన పోలే పాక లావణ్య కు 30 సంవత్సరాల పోలే పాక వెంకన్నతో 2021 సంవత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె ఉంది. ఈనెల 8న లావణ్య తన కుమార్తెతో కలిసి పుట్టినరోజు ఫంక్షన్ కోసం తన అత్తగారింటికి వెళ్లింది.ఫంక్షన్లో తన భర్త సోదరితో లావాన్యకు గొడవ జరిగింది.దాని కారణంగా ఆమె భర్త వెంకన్న ఈనెల 9వ తారీఖు ఉదయం 7: గంటలకు అతను తన అల్లుడుకి ఫోన్ చేసి తన స్నేహితులతో కలిసి శ్రీశైలం కి వెళ్తున్నానని తుక్కుగూడలో డ్రాప్ చేయమని చెప్పాడు.అతని అల్లుడు అతని తుక్కుగూడలో వదిలి వెళ్లాడు.తర్వాత లావణ్య భర్త వెంకన్న ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు బంధువులలో వెతికిన ఫలించలేదు.కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేడు వీఆర్ 4 ఆధ్వర్యంలో పానకం పంపిణీ

మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః నేడు శ్రీరామనవమిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని వీఆర్ 4 సహయోగ్ ట్రస్టు ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని ఉదయం 10 గంటల నుండి పైప్‌లైన్ వద్ద గల లేబర్ అడ్డా బస్‌స్టాండ్ వద్దప్రీతి పాత్రమైన పానకం మరియు శ్రీరామ చంద్రునికి ఇష్ట నైవేద్యమైన వడపప్పు ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కొరారు.

# వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరి అరెస్ట్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) : ఆటోలోకి ఎక్కించుకొని వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్వాల్‌గూడకు చెందిన రాజు కోకాపేట్‌లో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా ఈ నెల 14 వ తేదీన లారీ ఓనర్ వద్ద ఖర్చుల కోసం రూ. 5500 తీసుకొని తన ఫోన్ పౌచ్‌లో పెట్టుకొని రాత్రి 9 గంటల సమయంలో నార్సింగి నుంచి ఇంటికి బయలుదేరాడు. అదే సమయంలో హఫీజ్‌పేట్‌కు చెందిన సయ్యద్ ఫారూక్, సయ్యద్ మస్తాన్‌లు ఇద్దరు కలిసి వారి ఆటోలో వచ్చి బాధితుడు రాజును ఆటోలో ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్లగానే అత నిపై దాడికి పాల్పడి ఫోన్, రూ. 5500 లను బలవంతంగా లాక్కొని క్రిందకు తోసేసి పారిపోయారు. దీంతో రాజు నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులు సయ్యద్ ఫారూక్, సయ్యద్ మస్తాన్‌లను పట్టుకొని వారి వద్ద నుంచి ఫోన్, నగదు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రయోగాధార పరిశోధనపై గీతమ్‌లో వేసవి పాఠశాల

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) హైదరాబాద్ లో ఆర్థిక, ఎకనామిక్స్ శాస్త్రాలలో ప్రయోగాధార పరిశోధన ద్వారా నైపుణ్యాలను మెరుగు పరచు కునేందుకు, ఆయా రంగాల నిపుణులతో పరిచయాలను పెంపొందించు కునేందుకు మే 20 నుంచి 24న తేదీ వరకు వేసవి పాఠశాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ డాక్టర్ అజయ్ కుమార్. వెల్లడించారు, పీహెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులకు పరివర్తన అనుభవాన్ని అందించే లక్ష్యంతో జి ఎస్ బి లోని ఆర్థిక విభాగం దీనిని నిర్వహిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక,అకౌంటింగ్ పరిశోధనలో నైపుణ్యాలు,జ్ఞానాన్ని పెంపొందించడం కోసం నిర్వహిస్తున్న ఈ వారం. రోజుల కార్యక్రమంలో భాగంగా, జీఎస్‌బీలో కొత్తగా స్థాపించిన బ్లూమ్బర్గ్ ఫైనాన్స్ ల్యాబ్ ను వినియోగించుకునేలా సెషన్లు రూపొందించినట్టు తెలిపారు.